ఘనంగా ఈద్ ఉల్ ఫితర్

ఈద్గాల్లో ముస్లింల ప్రత్యేక ప్రార్థనలు

నమస్తే తెలంగాణ యంత్రాంగం, ఏప్రిల్ 11 : జిల్లా వ్యాప్తంగా ముస్లింలు రంజాన్ పండుగను గురువారం ఘనంగా జరుపుకొన్నారు. ఉదయాన్నే ఈద్గాలు, మసీదులకు వెళ్లి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా రంజాన్ ప్రాముఖ్యత, ఇస్లాం, మహ్మద్ ప్రవక్త బోధనలను మత పెద్దలు వివరించారు. ప్రార్థనల అనంతరం ఒకరిని ఒకరు ఆలింగనం చేసుకొని పండుగ శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. వేడుకల్లో స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొని ముస్లింలకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ప్రత్యేక ప్రార్థనల సందర్భంగా ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ఈద్గాలో మున్సిపల్ అధికారులు చర్యలు చేపట్టారు. బాన్సువాడలో ముస్లింలకు మాజీ స్పీకర్, ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస రెడ్డి, బిచ్కుందలో బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి గాలి అనిల్‌కుమార్, మాజీ ఎమ్మెల్యే హన్మంత్ షిండే, ఎల్లారెడ్డిలోని ఈద్గా వద్ద ఎమ్మెల్యే మదన్‌మోహన్ రావు ముస్లింలకు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. డోంగ్లీ మండలం మొఘా గ్రామంలో, పిట్లంలో ముస్లింలకు జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతారావు ఈద్ ముబారక్ తెలిపారు.

కామారెడ్డిలో రంజాన్ ప్రాముఖ్యత, ఇస్లాం, మహ్మద్ ప్రవక్త బోధనలను వినిపిస్తున్న మత పెద్ద

బిచ్కుందలో ముస్లింలకు పండుగ శుభాకాంక్షలు తెలుపుతున్న బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి గాలి అనిల్‌కుమార్, మాజీ ఎమ్మెల్యే హన్మంత్ షిండే

డోంగ్లీ మండలం మొఘాలో ముస్లింలతో జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతారావు

బాన్సువాడలో ముస్లింలకు రంజాన్ శుభాకాంక్షలు తెలుపుతున్న బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు పోచారం సురేందర్‌రెడ్డి


బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు ముజీబుద్దీన్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న జడ్పీ వైస్ చైర్మన్ పరికి ప్రేమ్‌కుమార్, నాయకులు

ముస్లింలకు శుభాకాంక్షలు తెలుపుతున్న ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్‌మోహన్‌రావు

బస్వాపూర్‌లో ఈద్గా వద్ద ప్రార్థనలు చేస్తున్న ముస్లింలు

దోమకొండలో..

మద్నూర్‌లో..

బిచ్కుందలో..

రామారెడ్డిలో ఈద్గా వద్ద ముస్లింల ప్రార్థనలు

పద్మాజివాడి ఎక్స్ రోడ్డులో..

గాంధారిలో..

పెద్దకొడప్‌గల్ మండలం కాటేపల్లిలో

అంబలి కేంద్రం ఏర్పాటు అభినందనీయం

బాన్సువాడలోని తాడ్కోల్ రోడ్డులో అంబలి కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే పోచారం శ్రీనివాసరెడ్డి

బాన్సువాడ, ఏప్రిల్ 11 : పట్టణంలో 25 ఏండ్లుగా ప్రతి వేసవిలో అంబలి కేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయమని మాజీ స్పీకర్, ఎమ్మెల్యే పోచారం శ్రీనివాసరెడ్డి అన్నారు. పట్టణంలోని తాడ్కోల్ రోడ్డులో నాగులగామ గిర్మయ్య జ్ఞాపకార్థం ఆయన కుమారుడు నాగులగామ వెంకన్నగుప్తా ఏర్పాటు చేసిన అంబలి కేంద్రాన్ని ఎమ్మెల్యే పోచారం గురువారం ప్రారంభించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ గంగాధర్, రైతుబంధు సమితి జిల్లా కన్వీనర్ అంజిరెడ్డి, సొసైటీ అధ్యక్షుడు కృష్ణారెడ్డి, గురువినయ్ కుమార్, గోపాల్‌రెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మోహన్‌నాయక్, పట్టణ అధ్యక్షుడు శ్రీనివాస్, ఉదయ్ గుప్తా, కౌన్సిలర్లు వెంకటేశ్, లింగమేశ్వర్, దాసరి శ్రీనివాస్, గంగాధర్, నిఖిల్ గుప్తా, దత్తు, అరుణ్ గుప్తా, చందు గుప్తా, పాత రాజు, ప్రశాంత్ గుప్తా, శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

చెక్‌పోస్టు వద్ద భద్రత కరువు

ఖాళీగా ఉన్న చెక్‌పోస్టు

మాచారెడ్డి, ఏప్రిల్ 11 : పార్లమెంట్ ఎన్నికల దృష్ట్యా మాచారెడ్డి మండలంలోని ఘన్‌పూర్ స్టేజీ వద్ద పోలీస్ చెక్ పోస్టును ఏర్పాటు చేశారు. రాజన్న సిరిసిల్ల జిల్లాకు సరిహద్దు గ్రామం ఘన్‌పూర్ వద్ద మార్చి నెలలో చెక్‌పోస్టును ఏర్పాటు చేశారు. నాలుగు రోజుల నుంచి చెక్‌పోస్టు వద్ద భద్రత కరువైంది. డబ్బులు, మద్యం అక్రమ రవాణాను నిరోధించడానికి ఏర్పాటు చేసిన చెక్ పోస్టు వద్ద పోలీసుల భద్రత లేకపోవడం అనుమానాలకు తావిస్తున్నాది. అధికార పార్టీ నాయకుల కోసమే కావొచ్చని ప్రతి పక్ష పార్టీ నాయకులు గుసగుసలాడుతున్నారు. ఈ విషయమై జిల్లా అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.

రైస్‌మిల్లుల తనిఖీ

ఉగ్రవాయిలో రైస్‌మిల్‌ను తనిఖీ చేస్తున్న అదనపు కలెక్టర్

కామారెడ్డి రూరల్, ఏప్రిల్ 11 : కామారెడ్డి మండలంలోని పలు రైస్ మిల్లులను అదనపు కలెక్టర్ చంద్రమోహన్ గురువారం తనిఖీ చేశారు. యజమానులు మిల్లింగ్ లక్ష్యానికి అనుగుణంగా మిల్లింగ్ చేయాలని సూచించారు. మిల్లింగ్ వివరాలను యజమానులను అడిగి తెలుసుకున్నారు. లక్ష్యం మేరకు మిల్లింగ్ చేయకుంటే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ శ్రీనివాస్, అధికారులు పాల్గొన్నారు.

అఖండ హరినామ సప్తాహం ప్రారంభం

డోంగ్లీ, ఏప్రిల్ 11: మండల కేంద్రంలోని రామాలయంలో అఖండ హరినామ సప్తాహాన్ని నర్సింగ్ మహరాజ్ గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మహరాజ్ మాట్లాడుతూ.. ప్రతిఒక్కరూ భక్తి మార్గంలో పయనించాలని, చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో వార్కారీలు హరి మహరాజ్, మారుతి మహరాజ్, ఆనంద రావు మహరాజ్, భానుదాస్ మహరాజ్ తదితరులు పాల్గొన్నారు.

భజన చేస్తున్న వార్కారీలు

సేవాలాల్ దీక్షలు ప్రారంభం

పూజలు చేస్తున్న మాలధారులు

సదాశివనగర్, ఏప్రిల్ 11: మండలంలోని యాచారంలో సేవాలాల్ దీక్షలను మాజీ సర్పంచ్ లతా రమేశ్‌నాయక్ ఆధ్వర్యంలో మాజీ జడ్పీటీసీ పడిగెల రాజేశ్వర్‌రావు గురువారం పూజలు చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. దీక్షలను భక్తి శ్రద్ధలతో కొనసాగించాలని, ప్రతి ఒక్కరూ భక్తి మార్గంలో నడవాలని సూచించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ రామారావు, ఉత్తునూర్ విండో చైర్మన్ ప్రభాకర్ రావు, కల్వరాల్ ఎంపీటీసీ మధుపట్ల జయశ్రీ రమేశ్ రావు, గిరిజన నాయకులు, మాలధారులు పాల్గొన్నారు.

పూలే చూపిన బాటలో పయనిద్దాం

ఎల్లారెడ్డి/పిట్లం/బిచ్కుంద/ బాన్సువాడ/బాన్సువాడ టౌన్/ భిక్కనూరు, ఏప్రిల్ 11: మహాత్మా జ్యోతిరావు పూలే చూపిన బాటలో పయనిద్దామని ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్‌మోహన్ రావు అన్నారు. ఎల్లారెడ్డిలోని టెలిఫోన్ భవన్ సమీపంలో గురువారం నిర్వహించిన పూలే జయంతి వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. సమాజ సేవ కోసం పరితపించిన గొప్ప వ్యక్తి జ్యోతిరావు పూలే అన్నారు. కార్యక్రమంలో నాయకులు బిట్ల సురేందర్, మర్లు సాయి బాబా, సయ్యద్ ఆరిఫ్ తదితరులు పాల్గొన్నారు.

పిట్లంలోని శివాజీ చౌరస్తా వద్ద జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో జ్యోతిరావు పూలే జయంతిని నిర్వహించారు. బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు విజయ్ తదితరులు పూలే చిత్రపటం వద్ద నివాళులర్పించారు. బీసీ సంఘం మండల అధ్యక్షుడు లక్ష్మణ్‌యాదవ్, జిల్లా కార్యదర్శి నీలకంఠ సంతోష్, వైస్ ఎంపీపీ లక్ష్మారెడ్డి, మండల కార్యదర్శి అశోక్‌రాజ్, రిటైర్డ్ ఉపాధ్యాయుడు దయానంద్, చేనేత సంఘం అధ్యక్షుడు సనపుల కృష్ణ, నాయకులు జొన్న శ్రీనివాస్‌రెడ్డి, సత్యం, నవీన్, రమేశ్, బాబాగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

బాన్సువాడలోని ఆర్‌అండ్‌బీ అతిథి గృహంలో మహాత్మాజ్యోతిరావు పూలే జయంతిని మహనీయుల ఉత్సవ కమిటీ, ఏఎస్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. భిక్కనూరు మండలం జంగంపల్లి గ్రామంలో పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. బిచ్కుంద ఎస్సీవాడ పాఠశాలలో ఆర్ఎస్ఎస్ ఆధ్వర్యంలో పూలే జయంతిని నిర్వహించారు.

పిట్లంలో పూలే జయంతి వేడుకలు నిర్వహిస్తున్న నాయకులు

బాన్సువాడలో..

ఎల్లారెడ్డిలో పూలే చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే మదన్‌మోహన్‌రావు

నమస్తే తెలంగాణ CLASSIFIEDS క్లాసిఫైడ్స్
FINANCIAL SERVICES
★ రుణాలు, వ్యక్తిగత, వ్యవసాయ, వ్యాపార రుణం, అతి తక్కువ వడ్డీ రేటుతో, సిబిల్ అవసరం లేదు! NPA కూడా దరఖాస్తు చేసుకోవచ్చు. ఏజెంట్స్ కావలెను. నొవా ఫైనాన్స్. ఫోన్: 7696660523.
NT-311979_All
నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ క్లాసిఫైడ్స్ 200/- మాత్రమే, ప్రతి అదనపు లైనుకు 50/- మాత్రమే
గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించ కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న, లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మూడో పంటగా పెసర

- డోంగ్లీ మండలంలో సాగు
- ఆశాజనకంగా పంట

డోంగ్లీ మండలంలోని మొఘా శివారులో రైతులు సాగుచేస్తున్న పెసర పంట

డోంగ్లీ, ఏప్రిల్ 11: డోంగ్లీ మండల రైతులు నూతన ఒరవడిని సృష్టిస్తున్నారు. ఇప్పటివరకు కేవలం వానకాలం, యాసంగి పంటలను మాత్రమే సాగుచేసేవారు. కానీ ప్రస్తుతం మూడో పంటను కూడా సాగు చేసి లాభాలు గడిస్తున్నారు. యాసంగి పంటలు ఫిబ్రవరి నెలలో చేతికి వస్తాయి. వానకాలం పంట సాగుచేసేందుకు సుమారు మూడు నెలల కాలం ఉంటుంది. దీంతో మూడో పంటగా పెసర, వేరుశనగను సాగుచేస్తున్నారు. ఈ పంటలు కేవలం 75 రోజుల్లోనే చేతికి వస్తాయని రైతులు తెలిపారు. మార్చి మొదటి వారంలోపు పెసరను సాగుచేయగా.. ప్రస్తుతం ఏపుగా పెరిగింది. ప్రతి వారం రైతువేదికల్లో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వ్యవసాయాధికారులు పెసర పంట సాగుపై సలహాలు, సూచనలు అందజేస్తున్నారు. ప్రస్తుతం మార్కెట్‌లో పెసర క్వింటాలుకు తొమ్మిది నుంచి పది వేల రూపాయల వరకు ధర పలుకుతున్నది. దీంతో పంటసాగుకు అన్నదాతలు ముందుకు వస్తున్నారు.

కొలతల ప్రకారం పనులు చేయాలి

బీబీపేట్, ఏప్రిల్ 11 : కొలతల ప్రకారం పనులు చేయాలని ఉపాధి హామీ కూలీలకు ఫీల్డ్ అసిస్టెంట్ శ్రీనివాస్‌రెడ్డి సూచించారు. బీబీపేట్‌తోపాటు మాందాపూర్, జనగామ, మల్కాపూర్ తదితర గ్రామాల్లో జోరుగా ఉపాధిహామీ పనులు కొనసాగుతున్నాయి. మాందాపూర్ ఉపాధిహామీ ఫీల్డ్ అసిస్టెంట్ శ్రీనివాస్ రెడ్డి కూలీ హాజరు పట్టికలో వివరాలను నమోదు చేసి పనులపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్, ఉపాధిహామీ కూలీలు పాల్గొన్నారు.

మాందాపూర్‌లో ఉపాధి పనులు చేస్తున్న కూలీలు

గౌరమ్మను ఊరేగిస్తున్న మార్వాడీ సమాజ్ మహిళలు

సంప్రదాయబద్ధంగా గంగౌర్ పండుగ

మద్నూర్, ఏప్రిల్ 11: మండలకేంద్రంలో రాజస్థాన్ మార్వాడీ సమాజ్ ఆధ్వర్యంలో గంగౌర్ పండుగను గురువారం సంప్రదాయబద్ధంగా జరుపుకొన్నారు. ఆలయంలోని గౌరమ్మలను గ్రామంలో ఊరేగించారు. మూడు రోజుల పాటు ఈ ఉత్సవాలను నిర్వహిస్తామని మార్వాడీ సమాజ్ సభ్యులు తెలిపారు. ఉత్సవాల్లో భాగంగా గౌరమ్మకు ప్రత్యేక పూజలు చేస్తామన్నారు.